VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న
"విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు
జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 28-07-2023 సంపుటి : 04 సంచిక : 286 పేజీలు : 8 వెల : రూ 3-00

## మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి. - సిఐటియు




.ఎమ్మిగనూరు జులై 27 విభారె న్యూస్.మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జై నాగరాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు కాంట్రాక్టర్ కార్మికులను రెగ్యులర్ ఇచ్చేస్తామని హామీ ఇచ్చారని నాలుగేళ్లు పూర్తి అయినప్పటికీ హామీ నెరవేరలేదన్నారు.ఓవైపు 95% హామీలను పూర్తి చేసామని చెబుతున్నప్పటికీ, మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ ఎందుకు గుర్తు రావడంలేదని ప్రశ్నించారు ఆప్కాస్ పేరుతో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను మోసం చేశారని తెలిపారు. కార్మికులు కరోనా వల్ల మరణిస్తే నేటికీ కారుణ్య నియామకాలు చేపట్టలేదు అన్నారు.కరోనా సమయంలో మున్సిపల్ కార్మికుల సేవలు పొగిడారే తప్ప వారికి మేలు చేసింది ఏమీ లేదన్నారు.పీఎఫ్ డబ్బులు కు భద్రత లేకుండా పోయిందన్నారు. కార్మికులకు న్యాయం జరగకపోతే దశల వారి వారి పోరాటం చేస్తామన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నాయకులు ఇస్మాయిల్ తిమోతి మునీంద్ర వీరేష్ పల్లవి రాజు కేశన్న ఉరుకుందు మల్లికార్జున సాల్మన్ తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి- యుటిఎఫ్.



ఎమ్మిగనూరు జూలై 27 విభారె న్యూస్.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ రూపొందించి ప్రమోషన్స్ చేపట్టాలని,010 హెడ్ కింద జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాలూకాలోని నందవరం మండలంలోని ముగతి మోడల్ స్కూల్ ను సందర్శించి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్,ఉపాధ్యాయులతో సమస్యల పై చర్చించడమైనది విద్యాశాఖ పర్యవేక్షణలో మోడల్ స్కూల్ వున్నప్పటికీ హెల్త్ కార్డులు లేవు కుటుంబ సభ్యులు ఏదైనా జబ్బు పడితే వేల రుపాయలు ఖర్చుపెట్టుకోవలసి వస్తుంది కనుక హెల్త్ కార్డులు మంజూరు చేయాలి, కారుణ్య నియమాకాలు లేనందు వల్లఉద్యోగి చనిపోతే వీరి కుటుంబం రోడ్డున పడుతుంది ఇప్పటి వరకు 21మంది చనిపోయారు వీరి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కారుణ్యనియమాకాలు చేపట్టాలి,సీపీఎస్ అమౌంటు డిడక్షన్ చేస్తున్నారు కాని ఈ అమౌంటు మా ప్రాన్ అకౌంటుకు జమ అవుతుందో లేదో తెలియడం లేదు అలాగే ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు వేస్తున్నారో లేదో కూడ తెలియడం లేదన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వీరుపాక్షి, భాగ్యరాజు ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే లైసెన్సులు రద్దు

నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :-కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే సంబంధిత ఏసీ గోదాముల లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉప సంచాలకులు యం. కల్పన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ ఆదేశాల మేరకు గురువారం నంద్యాల పట్టణ పరిసర ప్రాంతాల్లోని వాణి వెంకటేశ్వర, కిసాన్ కోల్డ్ స్టోరేజీలను అంతర్గత విజిలెన్స్ బృందాల ద్వారా తనిఖీలు నిర్వహించామన్నారు. కోల్డ్ స్టోరేజీల్లో ఎండు మిర్చి విక్రయాలు జరిపితే ఏసీ గోదాముల లైసెన్సులు రద్దు చేస్తామని సంబంధిత



య జమానులను హెచ్చరించామన్నారు. ఎండుమిర్చి అవసరమయ్యే రైతులే కోల్డ్ స్టోరేజీల వద్దకు వచ్చి తీసుకెళు తున్నారన్న కారణాలు చెప్పడం సరికాదని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా లైసెన్సులు లేని దళారుల నుండి సుమారు 6 లక్షల రూపాయలు విలువ చేసే ఎండు మిర్చి రవాణా చేసే సరుకులను సీజ్ చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ తనిఖీల్లో మార్కెటింగ్, విజిలెన్స్, రెవిన్యూ, వాణిజ్య శాఖల అధికారులు పాల్గొన్నారని ఆమె తెలిపారు.

# పేదలు సైతం టాప్ కాలేజీల్లో చదివేలా ప్రోత్సాహం




**ప్రపంచస్థాయి లీడర్లను తయారు చేయాలన్న లక్ష్యం**
**వందశాం విదేశీ విద్య కింద ఆర్థిక సాయం**
**విదేశీ విద్యా దీవన పథకంపై జగన్ వెల్లడి**

అమరావతి,జూలై27 : పేదవిద్యార్థులు సైతం ప్రపంచం లోని టాప్ యూనివర్శిటీల్లో ఉన్నతవిద్యా కోర్సులు అభ్యసించేలా ప్రభుత్వం ప్రోత్సహి÷-తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు 100 శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తోంది. జగనన్న విదేశీ విద్యాదీవెన ద్వారా ఈ సాయం అందచే స్తున్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన కింద అర్హులైన 357 మంది విద్యార్థులకు క్యాంపు కార్యాలయలో బటన్ నొక్కి లబ్దిదా రుల ఖాతాల్లో రూ.45.53 కోట్లు వైయస్.జగన్ సమ చేశారు. ఈ సందర్భంగా సీఎంజగన్ మాట్లా డుతూ.. 357 మంది విద్యార్థులకు రూ.45.53 కోట్లు దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా మన్నారు. మంచి కాలేజీలలో సీట్లు వచ్చి కూడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ.. ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్నిరకాలుగా తోడ్పాటు నిస్తుందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యకోసం అటువంటి మంచి కాలేజీలలో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 357 మంది పిల్లలకు ఫీజుల కింది రూ.45.53 కోట్లు ఇవాళ పిల్లల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా ఎక్కడా వివక్ష, లంచా లు లేకుండా అమలు చేస్తున్నాం. ఏ ఒక్కరికైనా క్యూఎస్ లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిల్చిన టాప్ 50 విద్యా సంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా.. అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలు రూ.1.25 కోట్ల వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నాం. విదేశీ విశ్వవిద్యాల యాలకు వెళ్లే పిల్లలకు... వారి విమాన ఛార్జీలు, వీసా ఛార్జీల దగ్గర నుంచి మొదలుపెట్టి ప్రతి అడుగులోనూ వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నాం. టాప్ కాలేజీలు చూస్తే...ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే... ఫీజులు ఏ రకంగా ఉన్నాయి ? ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు, పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా ? అని గమనిస్తే... చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ రూ.1.32 కోట్లు, యూనివర్సిటీ ఆఫ్ మాంఛెస్టర్‌లో ఎంఎస్ రూ.1.02 కోట్లు, కార్నిగీమిలన్ యూనివర్సిటీలో టెపర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ రూ.1.16 కోట్లు, లండన్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ రూ.1.13 కోట్లు, కొలంబియా యూనివర్సిటిలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంఎస్ రూ.1.09 కోట్లు, ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్‌లో ఎంబీఏ రూ.88 లక్షలు, హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఏంబీఏ రూ.68.86 లక్షలు, ఎంఐటీలో స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజిమెంట్‌లో రూ.67 లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61 లక్షల నుంచి రూ.2.06 కోట్ల వరకూ ఫీజులు ఉన్నాయి. ఉదాహరణగా పది మంచి విద్యాసంస్థలు గురించి చెప్పాను. మన పిల్లలు లీడర్లు కావాలని..ఇలాంటి ప్రపంచప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా.. సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత యూనివర్శిటీల్లో చదవడం సాధ్యమేనా ? అన్నది మొట్టమొదట నేను ఈ పథకం గురించి అనుకున్నప్పుడు నాకు తట్టిన మొదట ఆలోచన. ఇలాంటి కాలేజీలలో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే.. రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈఓలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుంది. పెద్ద స్థాయిలోకి వెళ్లే అవకాశం వస్తుంది. ఇటువంటి కాలేజీలలో సీట్లు సాధించిన మన పిల్లలను మనం సపోర్టు చేయాలని నిర్ణయించుకున్నాం. అలా చేయకపోతే... ఏ రకంగా మన పిల్లను, మన రాష్ట్రాన్ని లీడర్లుగా చూడగలు గుతాం అన్నది ఈ ఆలోచనలకు ప్రేరేణ. గత ప్రభుత్వంలో అరకొరగా.. గతంలో పరిస్థితి చూస్తే.. కేవలం రూ.10 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు అయితే రూ.15 లక్షలు మాత్రమే ఇచ్చేవారు. ఈ అమౌంట్ ఎక్కడ? ... మనమిస్తున్న రూ.1.02 కోటి, రూ.1.16 కోట్లు, రూ.1.09 కోట్లు, రూ.87 లక్షలు, రూ.70 లక్షలు, రూ.1.32 కోట్లు ఫీజు ఎక్కడ ? గతంలో ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు ఇచ్చారు. అక్కడ కూడా ప్రతిదానిలో కోత పెట్టేవారు. దరఖాస్తు చేసుకున్నవారందిరికీ దొరికేది కాదు. సాచ్యురేషన్ విధానం లేదు. సిఫార్సులతో ఇచ్చేవారు. అది కూడా సక్రమంగా ఇవ్వకుండా 2016?17 నుంచి దాదాపు రూ.318 కోట్లు బకాయిలు పెట్టి ఈ పథకాన్ని నీరుకార్చే ప్రయత్నం చేశారు. మన ప్రభుత్వంలోఈ రోజు మనం ఆ పథకానికి పూర్తిగా మార్పుతీసుకుని వచ్చి... సాచ్యురేషన్ విధానంలో ఏ ఒక్కరికైనా అర్హత ఉండి, టాప్ ? 50 కాలేజీలు, దాదాపు 320 ఫ్యాకల్టీలలో సీట్లు ఎవరికి వచ్చినా వర్తింపు చేస్తున్నాం. గతంలో ఆదాయపరిమితి రూ.6లక్షలు ఉంటే దాన్ని రూ.8లక్షల వరకూ పెంచి సాచ్యురేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటే చాలు.. అర్హత ఉంటే రూపాయి లంచం ఇవ్వకుండా... వివక్షకు తావు ఇవ్వకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అత్యంత పారదర్శకంగా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మన పిల్లలకు తోడుగా ఉండే గొప్ప అడుగులు వేస్తూ దేవుడి దయతే చేయగలిగాం.

# దోపిడీ రాజ్యంగా జగన్ ప్రభుత్వం

**పడకేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు**
**నిధులు లేకపోవడంతో పూర్తికాని ప్రాజెక్టులు**
**కిమ్మను మించి పోయారన్న చంద్రబాబు**



అమరావతి,జూలై27: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో ప్రాజెక్టులు పడకేవాయని, నిధులు లేక నీరసించాయని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుంటే పేదలకు మేలు జరిగేది కదా.. అని అన్నారు. ఓ పక్క దోచుకుంటూ.. మరో పక్క స్లోగన్లు ఇస్తారా.. అంటూ మండిపడ్డారు. ఈ ప్రభుత్వాన్ని శ్వేతపత్రం డిమాండ్ చేసి కూడా అనవసరం. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రాజెక్టుల నిర్మాణంపై టైమ్ బాండ్ ప్రోగ్రాం పెట్టుకుని పని చేస్తాం. జగన్ కిమ్ బ్రదర్. నవ్వినా కొడతారు.. ఏడ్చినా కొడతారు. ఇది చెత్త గవర్నమెంట్. బటన్ నొక్కితే అమ్మఒడి వస్తుందా..?, రూ. 13 వేలు ఇస్తున్నామంటూ బటన్ నొక్కి రూ. 5 వేలు వేస్తారా..?, జగన్‌ను నొక్కేది ఉత్తుత్తి బటనే. అసలు బటన్ సాయంత్రం తాడేపల్లి ప్యాలెస్సులో నొక్కుతారని అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ వైఖరిని వెల్లడించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇస్తున్న చంద్రబాబు గురువారం కోస్తాంధ్ర ప్రాజెక్టుల గురించి వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ. 780 కోట్లు కేటాయించి.. రూ. ఐదు కోట్లు మాత్రమే ఖర్చు పెడతారా అని చంద్రబాబు మండిపడ్డారు. తన సొంత కేసుల్లో గెలుస్తున్న ముఖ్యమంత్రి ప్రాజెక్టుల కేసుల్లో మాత్రం ఓడిపోతున్నారని ఎద్దేవా చేశారు. పులిచింతల గేట్లు కొట్టుకుపోతే కనీసం రిపేర్లు చేయించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కోస్తాంధ్రలో ప్రాజెక్టుల కోసం రూ. 21,442 కోట్లు ఖర్చు పెట్టారని.. కానీ వైసీపీ హయాంలో కేవలం రూ. 4375 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. ఇది కూడా నిర్వహణ ఖర్చుల కోసమేనని.. నిర్మాణాలన్నీ పడకేశాయ న్నారు. ప్రాజెక్టులను అలా వదిలేసి ప్రజాద్రోహం చేశారని మండిపడ్డారు. నాలుగేళ్లలో ప్రాజెక్టుల్లో నాలుగు శాతం పనులే చేయడం సిగ్గు చేటన్నారు. కోస్తాంధ్ర ప్రరిధిలో 96 ప్రాజెక్టుల పనులు టీడీపీ హయాంలో ప్రారంభిస్తే వైసీపీ వచ్చాక వాటన్నింటినీ ప్రి క్లోజర్ చేశారన్నారు. పోలవరం కుడి కాలువ మట్టిని దోచుకున్నారన్నారు. ఏపీలోని 69 నదులను అనుసంధానం చేయడం ముఖ్యమన్నారు.ఈ అనుసంధాన పక్రియ పూర్తైతే.. నీటి సమస్యే ఉండదని తెలిపారు. ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి ప్రధాన నదులు.. వీటి కింద అనేక నదులు ఉన్నాయన్నారు. ఉత్తరాంధ్రలో నదులను అనుసంధానం చేసేలా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. వంశధార - గోదావరి నదులను అనుసంధానం చేయొచ్చు.. కానీ జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన రోజు నుంచి రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పడకేశాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకుండా, కమిషన్ల కక్కుర్తితో టెండర్లు పిలిచించి.. తనకు కావలసిన కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలు చెల్లించారని ఆరోపించారు. ప్రీ క్లోజర్ చేస్తూ, అయిదేళ్లపాటు టెండర్లే పిలవకూడదంటూ జీవో జారీ చేశారన్నారు. ప్రెస్ మీట్ పెడుతున్నానని.. ప్రాజెక్టులపై సీఎస్ హడావుడి సమీక్ష పెట్టారని తెలిపారు. సీఎం జగన్, మంత్రి లేకుండానే ప్రాజెక్టులపై సమీక్షించారన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉన్నారు కానీ.. అంబోతులా అరుస్తాడు తప్ప ఏం చేయడు..?. కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చొపెట్టినట్టే ఉంది. ఈ ఏడాది చివర్లో ఏదో ఐదు ప్రాజెక్టులు ప్రారంభిస్తారట. ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్మాణం ఎలా పూర్తి చేస్తారు..?' అంటూ చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రాజెక్టుల నిర్వహణ కూడా చేయలని చెత్త ప్రభుత్వమన్నారు.

# కార్పోరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రులు

**అందుబాటులోకి నవజాత శిశు చికిత్స విభాగం**
**5.53 కోట్ల వ్యవయంతో ప్రత్యేకంగా అభివృద్ధి**
**ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని**

విజయవాడ,జూలై27:కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. నగరంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు చికిత్సలో భాగంగా 4.28 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన స్పెషల్ న్యూ బొర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్సియు), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యునిట్ (ఎన్ఐసియు) ప్రత్యేక విభాగాలను గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాత ప్రభుత్వ ఆసుపత్రులోని మెటర్నిటీ విభాగంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న 250 పడకలకు అదనంగా 40 పడకల నవజాత శిశు చికిత్స విభాగం అందుబాటులోకి వచ్చిందన్నారు. తక్కువ బరువు, కామెర్లు వంటి ఆనారోగ్య కారణాలతో అప్పుడే పుట్టిన శిశువులకు అత్యవసర విభాగం అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 5.53 కోట్ల రూపాయల వ్యయంతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విభాగానికి అవసరమైన వైద్యులు, సహాయక సిబ్బంది, ల్యాబ్ పూర్తి స్థాయిలో సమకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 61 స్పెషల్ న్యూ బొర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్సియు), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యునిట్ (ఎన్ఐసియు) ప్రత్యేక విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటికి అదనంగా రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా మరో 12 ఎస్ఎన్సియు, 5 ఎన్ఐసియు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని ఇందుకు సంబంధించిన 31.51 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అత్యవసర వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చి నిరుపేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.‍(ఎన్ఐసియు) కీలకమైన భాగాలుగా గుర్తించి సౌకర్యాలను బలోపేతం చేయడం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఆసుపత్రి పరిధిలో యంసిహెచ్ బ్లాక్ నిర్మాణం త్వరలో ప్రారంభం కానున్నదన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకువచ్చిన నవజాత శిశు విభాగం సేవలను ఎన్‌టిఆర్ జిల్లాతో పాటు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లా వాసులకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పైగా కుటుంబాలు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నారన్నారు. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాలను కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురి విభాగాన్ని నాడు-నేడు పనుల ద్వారా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి అన్నారు. వైద్య ఆరోగ్య సేవలకు సంబంధించి తమ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి అన్నారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్య రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ముఖ్యంగా నగరంలో ప్రతి అవసరాన్ని నెరవేరుస్తున్నారన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 28-07-2023

## ఎవరి కోసం పార్లమెంట్ ?

గత కొన్నేళ్లుగా పార్లమెంటులో చర్చ అన్న అంశం లేకుండా పోయింది. కేవలం రచ్చ మాత్రవే సాగు తోంది. ఇరు పక్షాలు ఇదే కోరుకుంటున్నాయన్న అనుమానాలు కలుగుతున్నాయి. చర్చచేస్తే డొల్లతనం బయట పడుతుందేమో అన్న భయం అధికారపక్షానికి ఉ ండివుంటుంది. చర్చలో పసలేకుంటే ఎలా అన్న భయం విపక్షాల్లో ఉ న్నట్లుగా ఉంది. అందుకు ఇరుపక్షాలు చర్చకు దూరంగా ఉంటున్నాయి. ఫలానా సెక్షన్ కిందే చర్చించాలని వప్రతిక్షం పట్టు పడుతుంటే..కాదుకాదు..ఫలాన సెక్షన్ కిందే చర్చిస్తామని అధికారపక్షం చెబుతోంది. మొత్తంగా మండుతున్న మణిపూర్ వ్యవహారం పార్లమెంటులో మాత్రం అంటుకోవడం లేదు. ఎందుకంటే చర్చజరిగితే ఏదైనా నిగ్గు తేలేది. సమస్యపై చర్చించడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయాలన్న పట్టుదల విపక్షాల్లో కానరావడం లేదు. అంతుకు మించి..రాజకీయంగా లబ్దిపోందాలన్న ఆకాంక్షలో విపక్ష సభ్యులు ఉ న్నారు. దాదాపు వారం రోజులు కావస్తున్నా..ఆందోళనల వరదలో సమస్యలు కొట్టుకుపోయా యి. అందులో మణిపూర్ ఘటన కూడా ఉ ంది. గత పార్లమెంట్, శీతాకా సమావేశాలను తీసుకుంటే ఇలాగే సాగింది. విపక్షం పట్టుబట్టడం..అధికార పక్షం తోసిపుచ్చడం అన్న ఆనవాయితీ కొనసాగుతోంది. ఎన్నాళ్లిలా పార్లమెంట్ సమయాన్ని వృధా చేస్తారా అన్నది చూడాలి. బలహీనమైన విపక్షం అన్న కారణంగా అధికార పక్షం తలొగ్గడం లేదు. ఈ పద్దతి కాదులే అని మోదీ సర్కారుపై విశ్వాసపరీక్షకు విపక్షాలు సిద్ధమయ్యాయి. ఈ రకంగా అయినా చర్చించాలన్న ఉద్దేశ్యం ఉంటే మంచిదే. అలా కాకుండా ఏదో సర్కార్‌ను ఇరుకున పెట్టాలన్న దురుద్దేశ్యం ఉంటే ప్రజలు మాత్రం క్షమించరు. పార్లమెంటును ఉపయోగించుకోలేని విపక్షం అని ఇప్పటికే చర్చ జరుగుతోంది. మొత్తంగా విపక్షాల నోటీసులకు స్పందించిన స్పీకర్ ఓంబిర్లా...పార్టీలతో చర్చించి తేదీని ప్రకటిస్తానన్నారు. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంటు ముందు ఉంచి చర్చించి, సర్కార్‌ను నిలదీయడంలో ఇప్పటికే విపక్షాలు విఫలం అయ్యాయి. మణిపూర్ సంక్షోభంపై మాట మాట్లాడని మోదీ ప్రభుత్వంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి కానీ ఏకాభిప్రాయం సాధిస్తాయా అన్నది చూడాలి. మోదీ ప్రభుత్వంపై ఇది రెండో అవిశ్వాస తీర్మానం కావడం గమనార్హం. మొత్తంగా ఆత్మవిశ్వాసంతో ఉన్న బీజేపీ ప్రభుత్వం మరోసారి అవిశ్వాస తీర్మానం ఎదుర్కోనున్నది. రూల్ 198 కింద కాంగ్రెస్ లోక్‌సభాపక్ష ఉప నేత, ఎంపీ గౌరవ్ గొగోయ్ తీర్మానం ప్రవేశపెట్టగా నిబంధనల ప్రకారం 50 మందికి పైగా సభ్యులు మద్దతు తెలిపారు. దీనిపై 10 రోజుల్లోగా చర్చించాల్సి ఉంటుంది. మణిపూర్ అ÷–లలర్లపై ప్రధాని మోదీ నోరు మెదపడం లేదన్న సాకుతలో విపక్షాలు అవిశ్వాస తీర్మాన అస్త్రాన్ని ప్రయోగించాయి. ఈ విధంగానైనా సభలో ప్రభుత్వ తీరును ఎండగట్టే అవకాశం వస్తుందన్న వ్యూహంతో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఉంటాయి. ఓవైపు మణిపూర్ లో హింసాకాండ, మహిళలపై అఘాయి త్యాలు చోటుచేసుకుంటుంటే.. ప్రధాని మోదీ మౌనంగా ఉ ండ టాన్ని ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై దాదాపు వారం కావస్తున్నా మణిపూర్‌తో పాటు ఇతర సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రాకుండా, ఉ భయ సభలను వాయిదాల పర్వంలో నడిపిస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని పార్లమెంట్ వేదికగా ఎండగట్టేందుకు విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత మోదీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ఎదుర్కోవడం ఇది రెండోసారి. 2018, జూలై 20న ప్రతిపక్షాలు మొదటిసారి అవిశ్వాసం పెట్టాయి. అయితే లోక్‌సభలో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ ఉండటంతో అది వీగిపోయింది. ప్రసుత్తం 543 మంది సభ్యులు గల లోక్‌సభలో ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 330 మంది ఎంపీలు ఉన్నారు. కాంగ్రెస్‌తో కూడిన విపక్ష కూటమికి 140 మంది ఎంపీల మద్దతు ఉన్నది. ఈ రెండు గ్రూపుల్లో లేని ఇతర పార్టీలకు 60 మంది ఎంపీలు ఉన్నారు. దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వంపై 27 సార్లు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టారు. తాజా అవిశ్వాస తీర్మానం 28వది అవుతుంది. సభలో బలాన్ని నిరూపించుకొనే క్రమంలో 'విశ్వాస తీర్మానం'పై జరిగిన ఓటింగ్‌లో ఓడిపోయి.. 1990లో వీపీ సింగ్, 1997లో హెచ్‌డీ దేవెగౌడ, 1999లో ఏబీ వాజపేయి ప్రభుత్వాలు కూలిపోయాయి. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అత్యధికంగా 15 సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు. 1979లో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగకుండా ప్రధాని మొరార్జీ దేశాయ్ రాజీనామా చేశారు. మరోవైపు అధికార పక్షం విపక్షాల తీరును పెద్దా పట్టించుకోవడం లేదు. మణిపూర్‌పై చర్చ చేపట్టాలని నినాదాలు చేస్తున్న క్రమంలో సభ వాయిదా పడుతూనే ఉంది. ఏదో ఓ రకంగా..ఏదో సెక్షన్ కింద చర్చించాలన్న పట్టుదల విపక్షాల్లో కానరావడం లేదు. ఇదే అదనుగా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం అరు బిల్లులను ప్రవేశపెట్టింది. వాటిల్లో అటవీ సంరక్షణ చట్ట సవరణ బిల్లును ఆమోదించుకుంది. మణిపూర్‌తో పాటు ఇతర సమస్యలపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా గురువారం నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్‌కు విపక్ష ఇండియా కూటమి ఎంపీలు హాజరయ్యారు. మొత్తంగా సభలు ప్రజలతో సంబంధం లేని సంస్థలుగా మారాయి. పార్లమెంట్ సమయం వృధా అవుతున్న అధికార, విపక్షాలకు పట్టింపు లేకుండా పోతోంది. వచ్చే ఎన్నికల నాటికి ఇలాగే ఉంటుంది. వర్షాకాల సమావేశాలు కూడా గత వర్షాకాల, శీతాకా సమావేశాల్లో లాగే వృధా కావడం చూస్తాం. బాగా నిలదీసామని విపక్షం అనుకుంటే విపక్షానికి ఎక్కడా లొంగలేదని అధికార పక్షం సంతోషంగా ఉంటుంది. పార్లమెంట్‌కు ఎన్నుకున్న ప్రతినిధులకు బాధ్యత లేకుండా పోతోందని అనుకోవడానికి ఇంతక న్నా నిదర్శనం అక్కర్లేదు.

## నా సేవలో లోపం రానివ్వను కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తా



కర్నూలు జిల్లా డీసీసీ సహాయ కార్యదర్శి లాజరస్ తెలిపారు.కర్నూలు, జులై 27విభారె న్యూస్ : కర్నూలు జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తాకు సన్మానించారు. ఈ సందర్భంగా లాజరస్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను పదవికి తగిన న్యాయం చేస్తానని, పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు . కర్నూలు జిల్లాలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని, విద్యార్థులు పడుతున్న అవస్థలు పై పోరాటం చేస్తానని తెలిపారు . జిల్లాలో మనబడి, నాడు నేడు పనుల్లో జాప్యం.. విద్యార్థులకు సమస్యలతో ఏడాది పాఠశాలలు స్వాగతం పలికాయి అన్నారు . పిల్లల చదువులు పెద్దలకు మోయలేని భారంగా మారాయి అన్నారు. పలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు భారీ ఎత్తున ఫీజులు పెంచడం బాధాకర విషయం అన్నారు . పలు పేర్లతో తల్లితండ్రులను ఇబ్బంది పాలు చేస్తున్నారని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్న ఉ పాధ్యాయులకు కనీస వసతులు కూడా లేవని కూర్చోవడానికి బెంచీలపైనే ఆధార పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు మెరుగైన రోడ్ల సౌకర్యం లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు అమాంతంగా పెంచడం కారణం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించకపోవడం కారణమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయుడం జరుగుతుందన్నారు. తనకు డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు ఇచ్చిన బాధ్యతలను, నాపై నమ్మకంతో పార్టీలో చేర్పించుకున్న ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్తకి ఎంతో రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## , భారత మాజి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకు నివాళులు

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ



నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :-భారత మాజీ రాష్ట్రపతి, అణుశాస్త్రవేత్త, మిస్సైల్ మాన్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తేలకపల్లి చైతన్య, నంద్యాల మండల సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ సోహెల్, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఏపీజే కలాం వర్ధంతి సందర్భంగా నడిగడ్డలోని స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఏ శిబిరంలో దాదాపు 100 మందికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి బిపి షుగర్ ఉ చితంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ అన్నారు. అలాగే మామూలు పేపర్ బాయ్ స్థాయి నుండి మిస్సైల్ మెన్ గా, భారత అణు పితామహునిగా, భారత రాష్ట్రపతిగా, భారతరత్నగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు అబుల్ కలాం అని కొనియాడారు.

## వీఐపీ బ్రేక్ దర్శనం కౌంటర్లను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి.



శ్రీశైలం జూలై 27 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు వసతి కేటాయింపు విఐపి బ్రేక్ దర్శనం ల కౌంటర్లను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మరింత సులభతరంగా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం.



శ్రీశైలం జూలై 27 విభారె న్యూస్.భక్తులు ఆన్‌లైన్ ద్వారా మరింత సులభతరంగా శ్రీ స్వామి అమ్మవార్ల ఆర్జిత సేవాటికెట్లు, శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు పొందేందుకు, శ్రీశైలదేవస్థాన సమాచారాన్ని తెలుసుకునేందుకు రూపొందించిన శ్రీశైలం యాప్‌ను ఉప ముఖ్యమంత్రి వర్యులు దేవదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ యాప్‌ను మరో రెండు, మూడు రోజులలో ప్లే స్టోర్ ద్వారా భక్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

## డ్రైనేజ్ కాలువలను పరిశీలించిన కమిషనర్



ఎమ్మిగనూరు టౌన్ జూలై 27 విభారె న్యూస్:-గత కొద్ది రోజులుగా పట్టణంలో కురుస్తున్న వర్షాల వల్ల జలమయమైనశివారు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పర్యటించారు. స్థానిక అబ్బ టాకీస్ ప్రాంతంలో వర్షాల వల్ల మురుగు కాలువలను నిండి ఆ ప్రాంతమంతా జలమయమైంది. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో కలిసిఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని చెక్క దిద్దడం జరిగింది. ఆయన వెంట మున్సిపల్ ఏఈ మదన్ కుమార్కుమార్, కౌన్సిలర్ శివప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1.25 లక్షల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు దేశానికి అంకితం.

కోడుమూరు జూలై 27 విభారె న్యూస్.కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు నగరం నందు కోరమండల్ శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన కిసాన్ మోర్చ అధ్యక్షులు షణ్ముఖఆచార్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేల్పులగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడీ ద్వార కింది కార్యక్రమాలు ఆవిష్కరించ బడుతున్నాయి,1.25 లక్షల ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను (పియమ్ కె యస్ కె) దేశానికి అంకితం చేయనున్నారు యూరియ గోల్డ్ సల్ఫర్ కోటెడ్ యూరియ ఎరువులు ఆవిష్కరణ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 14వ విడత నిధులు విడుదల డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా 1600 యాఫ్ పి ఓ లను ఓ యన్ డి సి తో అనుసంధానం చేయబడును.రాజస్థాన్ లో 3800 కోట్ల పెట్టుబడితో 5 వైద్య కళాశాలల ఉద్ఘాటన మరియు 7 వైద్య కళాశాలల శంకుస్థాపన రాజస్థాన్ లో 250 కోట్ల పెట్టుబడితో 6 ఏకలవ్య మోడల్ పాఠశాలల తివిరి లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉద్ఘాటన పియమ్ కె యస్ కె కోరమండల్ ఫర్టిలైజర్స్ సందర్శించిన కోడుమూరు చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొని వారి యొక్క అనుభవాలు అభిప్రాయాలను పాలుపంచుకొని శ్రీనరేంద్రమోడీ ప్రధానమంత్రిగా రైతులకు చేస్తున్నటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగినది రైతులకు సంవత్సరానికి 6000 చొప్పున రైతుల ఖాతాలోకి అలాగే జాతీయ పతాకాలను వివరించి రైతులు పాడిపంటలు పశుసంవృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని వివరించిన ఈసమావేశంలో కిసాన్ మోర్చ నాయకులు కృష్ణ రాముడు బిజెపి నాయకులు అశోక్ లక్ష్మన్న శ్రీరాములు నటరాజ్ విఠల్ కుమార్ కార్యకర్తలు మరియు రైతుమిత్రులు దాదపుగా వందమంది తో ఈకార్యక్రమం నిర్వహించారు.



## మణిపూర్ లో మే 4న మహిళలపై జరిగిన దాస్తీకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం బీఎస్పీ

పత్తికొండ, జులై 27విభారె న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ గత మే నెల నాలుగో తారీఖున మణిపూర్ లో కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం వారిపై అత్యాచారం చేయడం నేటి ఆధునిక యుగంలో జరిగిన తీవ్ర అనాగరిక చర్యని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి పాలిత రాష్ట్రాలలో అనేకచోట్ల స్త్రీల పైన అత్యాచారాలు అఘాయిత్యాలు దళితులు మైనార్టీలు పేదవర్గాలపైన అమానుషమైన దాడులు జరగడం దారుణమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇన్చార్జి ఉ కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ అరుణ్ కుమార్ పత్తికొండ ఇంచార్జి ఎహ్ . రాముడు తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా అపర దేశభక్తులమని చెప్పుకునే బిజెపి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల కార్యకర్తలు నాయకులు ఇటువంటి సభ్య సమాజం తలదించుకునే సంఘటనలకు పాల్పడడం అనేది వారి నైతిక విలువలను బహిర్గతం చేస్తుందని వారు విమర్శించారు మణిపూర్లో ఉ ద్దేశపూర్వకంగానే ఆర్ఎస్ఎస్ వాళ్లు మోయనీల వెనుక ఉండి కుకీలపై దాడులు జరిపిస్తున్నారు.



# వాసుపల్లి వర్సెస్ సీతంరాజు...

విశాఖపట్టణం, జూలై 27,వాసుపల్లి గణేష్ 2019లో విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి రెండోసారి వరుసగా ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పనులు నచ్చాయంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి మారిన వాసుపల్లి గణేష్ పై తాజాగా వెలసిన ఈ పోస్టర్లు ప్రస్తుతం విస్తృత చర్చకే తావిచ్చాయి. ఇది ప్రతిపక్షాల పని అయితే గణేష్ కేమీ బెంగ లేదట, కానీ ఇది సొంత పార్టీలోనే నేతల పనే అన్నది గణేష్ అనుమానం అట. అదే అతనిని తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందట. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడానికి నేను సమర్థంగానే ఉన్నా సొంత పార్టీలో నేతలను ఎదుర్కోవడం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారట గణేష్.వాస్తవానికి తెలుగుదేశం పార్టీతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వాసుపల్లి గణేష్ రెండుసార్లు ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీ విశాఖ నగర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పైలెట్ గా సేవలందించి పదవీ విరమణ అనంతరం డిఫెన్స్ అకాడమీ స్థాపించి, విద్యావేత్తగా కూడా రాణించి అనంతరం రాజకీయాల్లోకి వచ్చి బలమైన మత్స్యకార సామాజిక వర్గ నేతగా గుర్తింపు పొందారు. అయితే తెలుగుదేశం పార్టీలో గెలిచి వైసిపి లోకి ఆయన వచ్చిన తర్వాత స్థానికంగా ఉన్న వైసీపీ శ్రేణులతో ఆయనకి సఖ్యత కుదరలేదు. గణేష్ వైసిపిలో చేరే సమయానికి సరిగ్గా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతూ ఉండడం ఆ సమయంలో అప్పటికే వైసిపి తమ కార్పొరేటర్ అభ్యర్థులని నిలబెట్టడం సరిగ్గా అదే సమయంలో పార్టీలో చేరిన నేపథ్యంలో టిడిపి నుంచి తనతోపాటు వచ్చిన ముఖ్య నేతలు కూడా కార్పొరేటర్లుగా బరిలో ఉండడంతో టికెట్లు పంపిణీ వ్యవహారం గందరగోళం అయింది. టిడిపి నుంచి గణేష్ తో వచ్చిన కొందరికి టికెట్లు దక్కినా వాళ్ళు ఓడిపోవడం, మొదటి నుంచి వైసీపీలో ఉన్న అభ్యర్థులు రెబల్స్ గా మారి ఇండిపెండెంట్ లుగా విజయం సాధించడంతో గణేష్ కి వారికి మధ్య అప్పటినుంచి వైరం నడుస్తూనే ఉంది. గణేష్ స్థానిక ఎమ్మెల్యే అయినా కార్పొరేటర్లు ఎవరూ ఆయన దగ్గరికి వెళ్లరు సరి కదా ఆయనకు వ్యతిరేకంగానే ప్రెస్ మీట్ కూడా నిర్వహిస్తుంటారు. పార్టీ అధిష్టానం జోక్యంచేసుకొని తాత్కాలికంగా సర్ది చెప్పే ప్రయత్నం జరిగినా మళ్లీ అవే ఘటనలు పునరావృతం అవుతూ వస్తూనే ఉన్నాయిసరిగ్గా అదే సమయంలో వాసుపల్లి గణేష్ కి స్థానిక కార్పొరేటర్లకి మధ్య గ్యాప్ ఉండడం, గణేష్ ఇంకా కుదురుకొక పోవడం, గణేష్ మళ్లీ టీడీపీ లోకి వెళ్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలోనే ఎంట్రీ ఇచ్చాడు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్ కుటుంబానికి సన్నిహిత నేతగా పేరు ఉన్న సీతంరాజు సుధాకర్. గణేష్ వైసీపీ లో చేరకముందే దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న కోరిక బలంగా ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సీతం రాజు సుధాకర్ అక్కడ పార్టీలో ఉన్న గ్రూప్ తగదాలని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారట. విశాఖలో సౌత్ నియోజకవర్గం నుంచి గతంలో ద్రోణం రాజు సత్యనారాయణలి ద్రోణంరాజు శ్రీనివాస్ లాంటి బ్రాహ్మణ నేతలు ఎమ్మెల్యేలుగా పనిచేసి ఉండడం, అక్కడ బ్రాహ్మణ సామాజిక వర్గ ఓట్లు కూడా అధికంగా ఉండడం తో అక్కడి నుంచి పోటీ చేయాలన్న కోరిక ఆయనకు బలంగా మొదటి నుంచే ఉందట. దీంతో గణేష్ పై అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్ లని దగ్గరికి తీసుకొని వాళ్లతో నియోజకవర్గంలో రాజకీయం చేయడం ప్రారంభించాడట. అది గణేష్ కి ఇబ్బందిగా మారింది మొదట్లో పెద్దగా పట్టించుకోకపోయినా ఆ తర్వాత సుధాకర్ నియోజకవర్గంలో కీలక సమావేశాలు నిర్వహిస్తూ చొచ్చుకుపోయే ప్రయత్నం చేయడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాడు వాసుపల్లి. దీనిపై అనేకమార్లు పంచాయతీలు కూడా జరిగాయి. ఒక దశలో ఇలా ఉంటే పార్టీలో కొనసాగడం కష్టం అంటూ బహిరంగంగా వాసుపల్లి వ్యాఖ్యానించడం ఆ తర్వాత ముఖ్యమంత్రిని కలిసి హామీ పొందడం లాంటివి కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో సీతంరాజు సుధాకర్ ని వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా బరిలోకి దింపింది వైసీపీ అధిష్టానం. దీంతో ఇక సుధాకర్ బెడద దక్షిణ నియోజకవర్గానికి ఉండదని గణేష్ కి భరోసా ఇచ్చింది వైఎస్ఆర్సిపి అధిష్టానం. అయితే అది ఎంతో కాలం నిలవలేదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి ఓటమి చెందడంతో మళ్లీ దక్షిణ నియోజకవర్గంపై దృష్టి సారించారు సీతం రాజు సుధాకర్. తాజాగా వెలిసిన ఈ పోస్టర్లు ప్రతిపక్షాల కంటే సొంత పార్టీలోని నేతల పనే అన్నది గణేష్ వాదనట. దీనికి సంబంధించి ప్రతిపక్ష నేతలని కూడా ఆయన ఆరా తీసారట. అక్కడ తెలుగుదేశం పార్టీ నుంచి గణేష్ వైసిపి లోకి రావడంతో టిడిపిలో నాయకత్వ సమస్య ఏర్పడింది. దాంతో గతంలో పెందుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన గండి బాబ్జిని నగరానికి తీసుకొచ్చి అక్కడ ఆయన్ని ఇన్చార్జిగా పెట్టి కార్యక్రమాలను చేస్తుంది టిడిపి. ఈ పోస్టర్లు అంటించిన పని మాది కాదని, వైసీపీలోని అంతర్గత విభేదాలే కారణమై ఉండొచ్చని టిడిపి ఇన్చార్జి గండి బాబ్జి చెప్తున్నాడట. అదే సమయంలో జనసేన కు కూడా ఆ నియోజకవర్గంలో బలమైన నేత ఎవరూ లేరు. వాళ్లు కూడా అలాంటి పోస్టర్లు అంటించే సాహసం చేసే నేత అక్కడ ఎవరు లేరని చెబుతున్నారట. దీంతో సొంత పార్టీలోని ఆధిపత్య రాజకీయ నేపథ్యంలోనే ఈ పోస్టర్లను అంటించారన్నది వాసుపల్లి వాదన. ఇప్పటికే నగర పోలీస్ కమిషనర్ కూడా ఫిర్యాదు చేశారట. పోస్టర్లు అంటించిన వారిని గుర్తించాలని కోరారట. ప్రాథమిక సమాచారాన్ని తీసుకొని ఇక అధిష్టానం వద్ద తాడోపేట తేల్చుకోవాలని వాసుపల్లి గణేష్ నిర్ణయించుకున్నాడట. ఎన్నికలు కూడా దగ్గర పడుతుండడంతో ఇంకా ఇలాంటి అడ్డంకులు, అంతర్గత సమస్యలు ఉంటే మళ్ళీ ఆ ప్రభావం ఎన్నికలపై పడుతుందని, ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని పార్టీ రీజినల్ ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డిని కోరాలని వాసుపల్లి సిద్ధమవుతున్నాడటఅయితే సీతంరాజు సుధాకర్ కూడా తనకి ఆ పోస్టర్లతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాడట. వాసుపల్లి గణేష్ టిడిపి నుంచి వైసీపీలోకి రావడం వైసిపి శ్రేణులకి వాసుపల్లితో వచ్చిన టిడిపి నేతలకు మధ్య సయోధ్య లేకపోవడం తో అక్కడ అంతర్గతంగా ఇబ్బందులు ఉన్నాయని, ఆయన పార్టీ మారతారని ఆయన సొంత అనుచరులే చెబుతున్నారని ఆ నేపథ్యంలోనే ఆయనకు సంబంధించిన వాళ్ళు ఎవరో ఈ పోస్టర్లు అంటించి ఉంటారని సుధాకర్ చెప్తున్నాడట. వైసిపి కార్యకర్తలు ఎవరు ఇలాంటి పని చేయరని, వాసుపల్లి అనుచరులు కాకపోతే, తెలుగుదేశం పార్టీ కానీ జనసేన కానీ చేసి ఉండొచ్చన్నది ఆయన వాదనట. అలాంటి పోస్టర్లు అంటించాల్సిన అవసరం తనకు లేదని, పార్టీ అధిష్టానం ఎలా చెప్తే అలా నడుచుకుంటానని సుధాకర్ చెప్తున్నాడట ఈ నేపథ్యంలో ఈసారి ఈ పోస్టర్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న గణేష్ తాడోపేడో తేల్చుకోవాలని నిర్ణయించుకోవడంతో మరొక రామచంద్రపురం లాంటి వ్యవహారం విశాఖ నగరంలో కూడా రాబోతోందన్నది రాజకీయ వర్గాలు విశ్లేషణ.

# రెడ్ బుక్ లో ఏముంది...

ఒంగోలు, జూలై 27ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం యువగళం పాదయాత్ర చేస్తున్నారు. తన ప్రయాణ సమయంలో లోకేష్ రెడ్ కవర్‌తో కూడిన బుక్‌ని తీసుకువెళుతుండటం చూపరులలో ఉత్సుకతను రేకెత్తించింది. తాజాగా రెడ్ బుక్‌లోని విషయాలు, ఆ బుక్‌ని వెంట తీసుకెళ్లడానికి గల ఉద్దేశ్యాన్ని లోకేష్ ఎట్టకేలకు వెల్లడించారు. తన పాదయాత్రను అడ్డుకోవడం ద్వారా ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై అభిమానం పెంచుకోవాలని కొందరు అధికారులు విపరీతంగా ఆరాటపడుతున్నారని లోకేష్ అన్నారు. ఈ అధికారులు నిబంధనలను ఉల్లంఘించి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారని, దీంతో టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ అధికారులను జవాబుదారీగా ఉంచేందుకు, బాధ్యుల పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు లోకేష్ వెల్లడించారు. సీఎం జగన్‌కు కులం, మతం, డబ్బు తప్ప ప్రజా సంక్షేమం పట్టదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వైసీపీ (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ) ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించిన అధికారులపై సమగ్ర విచారణ చేపడతామని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక జ్యుడీషియల్ విచారణ చేయించి బాధ్యులను తప్పక శిక్షిస్తామన్నారు.తన దృఢ సంకల్పాన్ని ప్రదర్శించేందుకు, ప్రకాశం జిల్లా చీమకుర్తిలో లోకేశ్ రెడ్ బుక్‌ను ప్రజలకు, మీడియాకు బహిరంగంగా ప్రదర్శించారు.రెడ్ బుక్ బయటపెట్టడంపై వైసీపీ స్పందిస్తూ లోకేష్ పై విమర్శలు, హేళనలు చేస్తోంది. ఈ పుస్తకంలో ఇప్పటి వరకు ఎన్ని పేర్లు రాశారని, ఈ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని వారు ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆరోపించిన ఉల్లంఘనలను పరిష్కరించాలని, వారి అధికారాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లోకేష్ నిశ్చయించుకున్నారు.

# నేతన్నలతో మాట్లాడనున్న ప్రధాని

గుంటూరు, జూలై 27, ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి పెట్టింది పేరు మంగళగిరి పట్టణం. ఇక్కడ తయారయ్యే చీరలకు జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు ఉంది. తాజాగా మంగళగిరి చేనేతకు మరో అరుదైన గౌరవం దక్కింది. చేనేతకు జిఐ గుర్తింపు లభించింది. ఆగస్టు 7 చేనేత దినోత్సవం. చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ నేతన్నలతో వర్చువల్‌గా మాట్లాడనున్నారు. ఇందుకోసం దేశంలోని 75 మంది చేనేత కార్మికులు, ఉత్పత్తిదారులను ఎంపిక చేశారు.ఇందుకోసం కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దేశ వ్యాప్తంగా పర్యటించాయి. ఒక బృందం మంగళగిరిలో చేనేత కార్మికులు కోసం నిర్మిస్తున్న మగ్గం షెడ్లు, చేనేత భవన సముదాయాన్ని పరిశీలించింది. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న చేనేత నేస్తం పథకంపై కూడా ఆరా తీసింది. ఇక్కడ నుండి వెళ్ళిన తర్వాత మంగళగిరిలో ఇంకా చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ఉండటం, చేనేతను కాపాడుకునే ప్రయత్నం చేస్తుండటంతో మంగళగిరి నేతన్నను ప్రధాని మాట్లాడేందుకు ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కేంద్ర జౌళి శాఖాధికారులు స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు.వచ్చే నెల ఏడో తేదీన ప్రధానితో వర్చువల్‌గా మాట్లాడేందుకు మగ్గం షెడ్ల ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రధాని మాట్లాడనున్న వారిని కూడా ఎంపిక చేసి వారి పేరు కేంద్రానికి పంపాలని ఎమ్మెల్యే సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మంగళగిరి దక్కిన అరుదైన అవకాశంగా దీనిని భావిస్తున్నామని ఎమ్మెల్యే ఆర్కే చెప్పారు. ఈ ప్రాంతం చేనేత కార్మికుడికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు.

# హిందూపురం నుంచి బ్రాహ్మణీ..?



అనంతపురం, జూలై 27, (న్యూస్ పల్స్) దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు మనవరాలు, నందమూరి బాలకృష్ణ కుమార్తె, టీడీపీ అధినేత నారా చంద్రబాబు కోడలు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సతీమణి నందమూరి బ్రాహ్మణి రాజకీయ అరంగేట్రం చేయనున్నారా అంటే రాజకీయ వర్గాల నుండి అవుననే సమాధానం వస్తున్నది. వచ్చే ఎన్నికలలో నారా బ్రాహ్మణి రాజకీయాలు అరంగేట్రం చేసే అవకాశాలే మెండుగా ఉన్నాయని అంటున్నారు. ఆమె రాజకీయ ప్రవేశంపై నారా, నందమూరి కుటుంబాలతో పాటు తెలుగు దేశం పార్టీలో చర్చలు జరుగుతున్నాయని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. దీంతో ఆమె ఎక్కడ నుండి బరిలో దిగనున్నారు? ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉన్న బ్రాహ్మణి ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడం వెనకున్న కారణాలేంటి? అన్న అనుమానాలు సహజంగానే అందరిలో వ్యక్తమౌతున్నాయి.నారా బ్రాహ్మణి విషయానికి వస్తే ఇప్పటికే ఆమె సమర్థురాలిగా పేరు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. యూఎస్‌లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేసిన బ్రాహ్మణి ఇప్పటికే హెరిటేజ్ గ్రూపులో కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా తన తండ్రి చైర్మన్ గా ఉన్న బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ట్రస్ట్ కి బోర్డు సభ్యురాలిగా కొనసాగుతున్నారు. చిన్ననాటి నుంచి ఇటు సినీ, అటు రాజకీయ రంగాలను దగ్గరగా చూసిన నారా బ్రాహ్మణి తనకు ఇష్టమైన వ్యాపార రంగంలోకి వెళ్లి దిగ్విజయంగా ముందుకెళుతున్నారు. హెరిటేజ్ ఫుడ్స్ వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పలు సేవా కార్య క్రమాలను చేపట్టడంలో కూడా ఆమె ముందున్నారు. హెరిటేజ్ సంస్థలో పనిచేస్తున్న పేద కార్మి కుల పిల్లల చదువు కోసం ఆమె ఎంతో తపిస్తారని ఆ సంస్థ ఉద్యోగులు చెబుతున్నారు. ఆమె సమర్థతకి నిదర్శనమే అప్పటికే లాభాలలో ఉన్న హెరిటేజ్ సంస్థను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తూ ముందుకెళ్లడం.ఇప్పుడు ఆమె రాజకీయాలలో కూడా అరంగేట్రం చేయనున్నారని అంటున్నారు. నిజానికి ఈ ప్రచారం కొత్తదేం కాదు. గతంలో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి బ్రాహ్మణిని పోటీచేయిస్తే పరిస్థితి ఎలా ఉంటుందని టీడీపీ సర్వేలు చేయిస్తున్నదని కూడా ప్రచారం జరిగింది. చంద్రబాబుకు, కేశినేని నాని మధ్య చాలా గ్యాప్ రావడానికి కూడా బ్రాహ్మణి విషయం బయటికి పొక్కడమేనని అప్పట్లో నెట్టింట్లో వదంతులు షికార్లు చేశాయి. అయితే ఆమె రాజకీయ ప్రవేశం అప్పటికి కేవలం ప్రచారంగానే మిగిలిపోయింది. ఇప్పుడు మరోసారి బ్రాహ్మణి రాజకీయాలలోకి రానున్నారని, అది కూడా అసెంబ్లీకి పోటీ చేయనున్నారని ప్రచారం మొదలైంది. తన తండ్రి నందమూరి బాలక్రిష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నుంచే 2024 ఎన్నికల్లో బ్రాహ్మణి పోటీ చేయవచ్చన్నది ఇప్పుడు రాజకీయ వర్గాలలో జరుగుతున్న చర్చ.హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటయ్యాక ఇప్పటి వరకూ అంతా పురుష ఎమ్మెల్యేలే ఉన్నారు. మహిళలు పోటీ చేసినా గెలవలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు కూడా మహిళలకు ఇక్కడ టికెట్ ఇవ్వడం లేదు. అందుకే ఈసారి వైసీపీ ఈ మహిళా సెంటిమెంట్ అస్త్రాన్ని వాడుకోవాలని చూస్తుంది. గతంలో వైసీపీ నుండి 2014లో నవీన్ నిశ్చల్, 2019లో ఇక్బాల్ బాలయ్యపై పోటీ చేసి ఓడిపోయారు. జగన్ వేవ్ లో కూడా బాలయ్య గెలవగా.. ఇప్పుడు మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉన్నారు బాలయ్య. అయితే, వైసీపీ హిందూపురం ఇంచార్జి పదవిని మహిళా నేత టీఎన్ దీపికకు అప్పగించింది.తెలుగుదేశం కూడా ఇక్కడ మహిళా నేతనే బరిలోకి దించాలని భావిస్తున్నదని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు నారా బ్రాహ్మణి బెస్ట్ అప్షన్ గా తెలుగుదేశం నిర్ణయించిందని ప్రచారం జరుగుతున్నది. అంతకు ముందు తన తాత, ఆ తరువాత తండ్రి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ఇప్పుడు కుమార్తె పోటీకి దిగడం మంచి పరిణామమే అవుతుందని టీడీపీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. మరి అప్పటి లాగా ఇది కూడా ప్రచారంగానే మిగిలిపోతుందో.. లేక ఈసారి నిజంగానే బ్రాహ్మణి రాజకీయ అరంగేట్రం ఉంటుందో చూడాల్సి ఉంది.

# నంద్యాల జిల్లాలో నల్లమల ప్రకృతి సోయగాలు

కర్నూలు, జూలై 27,నంద్యాల జిల్లాలోని నల్లమల అడవుల్లో అద్భుతమైన అందాలను వెదజల్లుతున్న జలపాతం చూసేందుకు రెండు కళ్ళు చాలడం లేదు. నిన్నటి వరకు వర్షాలు లేని జిల్లాలో ఒక్కసారిగా జలపాతం ఆవిష్కృతం అయ్యిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నయాగరా వాటర్ ఫాల్స్, బాహుబలి గ్రాఫిక్స్ వాటర్ ఫాల్స్ ను మించి నల్లమల వాటర్ ఫాల్స్ ప్రకృతి.. ప్రకృతి సోయగాల మధ్య పచ్చటి నల్లమల అడవి అందాల మధ్య తెల్లని పాలవలే మంచు పొగతో కూడిన నీటి సోయగాల అందాలను చూడడానికి రెండు కళ్ళు చాలవు అంటే అతిశయోక్తి లేదు. ఇంతకు ఈ వాటర్ ఫాల్స్ ఎక్కడున్నాయనే కదా.. ఉమ్మడి కర్నూలు జిల్లా లోని ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామ సమీపంలోని గుమితం ఆలయం దగ్గర గల నల్లమల వాటర్ ఫాల్స్ పర్యాటకులను ఆకర్షిస్తుంది. బాహుబలి అందాలకు ఏమాత్రం తీసిపోకుండా కళ్ళను పక్కకు తిప్పుకోకుండా ఎత్తైన కొండపై నుంచి నీళ్లు జారి పడుతూ ఉంటే ఆ సుందర దృశ్యం వర్ణతీతం. నల్లమల్ల అడవిలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలు గుండా వయలు పోతూ పెద్ద ఎత్తైన కొండపై నుంచి నీళ్లు కిందికి శబ్దం చేసుకుంటా దూకుతూ ఉంటే నీళ్ల శబ్దం కు పక్షుల కిలకిల రావాలకు ఆ దృశ్యం అద్భుతం మహాద్భుతం.అయితే ఇంతటి అద్భుత దృశ్యాలను చూడడానికి పర్యాటకులు భారీగా వెళ్లడానికి ఆసక్తి చూపుతున్న ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకపోవడంతో ఎవరు వెళ్లలేక పోతున్నారు.ప్రస్తుతం నల్లమల అడవిలో మూడు నెలల పాటు పర్యాటకుల నిషేధం ఉండడం వాటర్ ఫాల్ ఉన్న ప్రదేశం టైగర్ రిజర్వ్ జోన్ కావడంతో ఇప్పుడు ఈ మూడు నెలల సమయం పెద్దపులుల సంభోగ సమయం కావడంతో జులై నుంచి సెప్టెంబర్ వరకు మూడు నెలలు నల్లమల అడవిలోకి సందర్శనా స్థలాలు యాత్ర స్థలాలు కు వెళ్లే యాత్రికులను భక్తులను ఫారెస్ట్ అధికారులు అనునతించడం లేదు. దీంతో ఈ సుందర దృశ్యాలను చూసే అవకాశం కోల్పోతున్నారు. ఈ సంభోగ సమయంలో పెద్దపురులకు శబ్ద కాలుష్యం జరిగితే అబార్షన్ అయ్యే అవకాశం ఉంది అనేది అటవీశాఖ అధికారుల అభిప్రాయం.

# సారీ...సార్ విలువ తగ్గిపోతోంది...

కాకినాడ, జూలై 27, కాకినాడ జిల్లా రామచంద్రాపురం రాజకీయం ఏపీలో రసకందాయంగా మారిన సంగతి అందరికీ తెలిసిందే.. అధికార పార్టీలో వర్గపోరు ఊహించని స్థాయికి చేరుకొన్న తరువాత మంత్రి వేణుగోపాల కృష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ల మధ్య వ్యవహారం తెగేదాకా పోయింది. తమకు ఇద్దరు కూడా ముఖ్యమేనని ముఖ్యమంత్రి జగన్ సహా వైసీపీ అధిష్టానం చెప్తున్నప్పటికీ పిల్లి సుభాష్ బోస్ మాత్రం బెట్టువీడలేదు.. అయితే, బోస్ వ్యవహారంపై వైసీపీ అధిష్టానం మరోమారు దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా సీఎం జగన్.. బోస్‌ను పిలిపించి మాట్లాడారు.. చర్చల అనంతరం రామచంద్రాపురం అభ్యర్థి ఎవరో సీఎం జగన్ నిర్ణయిస్తారన్న పిల్లి.. ఎంపీగా తాను రాజీనామా చేస్తానన్నందుకు.. సీఎంకు క్షమాపణ చెబుతున్నానంటూ బోస్ చెప్పారు.వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పిల్లి సుభాష్ బోస్ మంత్రిగా ఉన్నారు. వైయస్.జగన్‌ను ముఖ్యమంత్రిగా నియమించకపోవడంతో ఆయన మంత్రిపదవిని వదులుకుని అప్పట్లో జగన్ తరఫున నిలబడ్డారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఇలా నిలబడ్డవారు ముగ్గురు మాత్రమే. ఒకరు బోస్, ఇంకొకరు బాలినేని, మరొకరు కొండాసురేఖ. బోస్‌పట్ల సీఎం జగన్‌కున్న కృతజ్ఞతకూడా అదే. 2012 ఉప ఎన్నికల్లో బోస్ పోటీచేసినా.. అప్పట్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన తోటత్రిమూర్తులు చేతిలో ఓడిపోయారు. తర్వాత 2014 ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి పోటీచేసిన తోట త్రిమూర్తులు చేతిలో బోస్ ఓడిపోయారు. కాని అప్పటికే ఆయన వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. బీసీ సామాజిక వర్గం కావడం, కష్టకాలంలో జగన్ తరఫున నిలబడ్డంతో మిగిలిన వారితో పోలిస్తే బోస్ బాగానే పదవులు వచ్చాయి. 2019 ఎన్నికల్లో పోటీచేయకపోయినా, ఎమ్మెల్సీగా ఉన్న బోస్‌కు సీఎం మంత్రిపదవి ఇచ్చారు. ఆతర్వాత అనూహ్యంగా రాజ్యసభకు కూడా ఆయన్ని పంపారు. బోస్ రాజకీయ జీవితంలో ఇది పెద్దస్థానం. ఇదే సమయంలో సీఎం జగన్ తనను నమ్ముకున్న వేణుగోపాలకృష్ణను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంచేస్తున్నారు. వైయస్సార్‌గారు ఉన్నప్పుడు జడ్పీ ఛైర్మన్‌గా వేణు పనిచేశారు. ఆతర్వాత జగన్ వెంట నడిచారు. 2014 ఎన్నికల్లో కాకినాడ రూరల్‌నుంచి పోటీచేసి ఓడిపోయారు. తర్వాత 2019లో రామచంద్రాపురం టిక్కెట్‌ను వైసీపీ వేణుకు ఇచ్చింది. వేణుకూడా బలమైన బీసీ సామాజిక వర్గం శెట్టిబలిజకు చెందినవారే. బోస్‌కూడా ఇదే కులానికి చెందినవారు. బోస్ రాజ్యసభకు వెళ్లిన తర్వాత ఆ పదవిని మంత్రి పదవిని వేణుకు ఇచ్చారు సీఎం. మంత్రివర్గం మొత్తాన్ని మార్చినా కొనసాగించిన కొద్దిమందిలో వేణు ఒకరు. తనకు సమాంతరంగా వేణు ఎదగడంతో బోస్ వర్గానికి రాజకీయంగా ఇబ్బందిగా తయారయ్యింది. మరోవైపు తన కుమారుడు రాజకీయ జీవితంపై కూడా ఇది ప్రభావం చూపుతుందని బోస్ కొన్నిరోజులుగా స్వరం మార్చుకుంటూ వస్తున్నారు.2019 ఎన్నికల తర్వాత రామచంద్రాపురంలో మరొక పరిణామం ఏంటంటే? అప్పట్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన వ్యక్తి తోట త్రిమూర్తులు వైసీపీలో చేరారు. ఆయన్నికూడా సీఎం బాగానే బలపరుస్తున్నారు. వెంటనే ఎమ్మెల్సీకూడా ఇచ్చారు. అంతేకాదు పక్కనే ఉన్న మండపేట నియోజకవర్గాన్ని ఆయనకు అప్పగించారు. గడపగడపకూ సహా అనేక కార్యక్రమాల్లో త్రిమూర్తులు జోరుగా తిరుగుతున్నారు. త్రిమూర్తులను రామచంద్రాపురం నుంచి మండపేటకు పండడం, వేణుకు మళ్లీ టికెట్ క్లియర్ చేయడంలో భాగమేనని బోస్ వర్గం ఆదినుంచి అనుమానంతో ఉంది.స్పష్టంచేయడంతో పిల్లబోస్ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు.బోస్‌ను చల్లార్చేందుకు సీఎం సహా వైసీపీ పెద్దలు చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రయత్నాలు ఫలించలేదు. నానాటికీ నియోజకవర్గంలో పట్టు తగ్గుడం, తాను ఢిల్లీకే పరిమితం కావడం బోస్‌కు ఇష్టంలేదు. తన కుమారుడికి రాజకీయ జీవితం ఇవ్వాలన్న తలంపులో గట్టిగా ఉన్నట్టు ఆయన అనుచరులే చెప్తున్నారు. దీంట్లో భాగంగానే అవసరమైతే రాజ్యసభను వదులు కొంటానని అన్నారు. చివరకు వేణు- బోస్‌ల మధ్య వివాదం తెగేదాకా వెళ్లింది. వేణుకు సీఎం జగన్ సహా, వైసీపీ అధిష్టానం టిక్కెట్ విషయంలో క్లారిటీ ఇచ్చేంది. ఇక తేల్చుకోవాల్సింది పిల్లి సుభాష్ చంద్రబోసే అని వైసీపీ పెద్దలు క్లారిటీ ఇచ్చారు. అయితే మళ్ళీ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి బోస్ మీడియాతో రాజ్యసభ వదులు కొంటానని కామెంట్ చేసిన తరువాత పిలిచి మాట్లాడారు.. పిల్లి కొడుకు సూర్య ప్రకాష్ కూడా వచ్చారు. మరి పిల్లి సుభాష్ ను ఏమని చెప్పి శాంతించారు తెలియదు కానీ ప్రస్తుతానికి మాత్రం పిల్లి వెనక్కి తగ్గారు. “రామచంద్రాపురంలో ఎవరిని అభ్యర్థిగా నిలపాలో సీఎం నిర్ణయిస్తారు.

# కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన అధికారులు కార్మికులను బలి పశువులుగా మార్చారు



కర్నూలు, జులై 27విభారె న్యూస్ : కర్నూలు జిల్లా కేంద్రంలో మునిసిపల్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిర్మిస్తున్న నాణ్యతలేని టాయిలెట్ల వల్ల కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి విమర్శించారు. రాజ్ విహార్ నుండి బస్టాండ్ వైపు వచ్చే దారిలో కర్నూలియన్ బోర్డు వద్ద మెడికల్ కళాశాల హాస్టల్ కు ఆనుకుని నిర్మిస్తున్న నూతన టాయిలెట్ల నిర్మాణం యొక్క గోడ కూలి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, నాయకులు షరీఫ్, కెవిపిఎస్, ఆర్ వి ఎస్, కే జి బి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యం డి ఆనంద్ బాబు, సి గురు శేఖర్, ఎన్ జి కృష్ణ, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటరాముడు పరిశీలించి, ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర సుందరీకరణ పేరుతో ఉన్నవి పీకి కొత్తవి నాటుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లతో కుమ్మక్కై లూటీ చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎంతోమంది ప్రయాణికులకు కూర్చోవడానికి అవకాశం ఉన్న ఫుట్పాత్ బస్ స్టాప్ లను కూల్చేసారన్నారు. ఉన్న ఫుట్ పాత్ లను పీకి కొత్త ఫుట్ పాత్ లను వేస్తున్నారన్నారు. విజయవాడ, అనంతపురం, కడప నుండి కర్నూలుకు వచ్చే ప్రయాణికులు దిగేటటువంటి మెడికల్ కళాశాల హాస్టల్ గోడకు ఆనుకుని ఉన్న బస్ స్టాప్ ను తొలగించి అక్కడ టాయిలెట్ ను నిర్మించారన్నారు. అది సరిపోక కర్నూలియన్ బోర్డు దగ్గరలో మరో టాయిలెట్ ను వంటి వరుసలో నిర్మించి మెడికల్ కళాశాల గోడకు ఈ వరుసకు మధ్య మట్టితో నింపారన్నారు. వర్షం వల్ల మట్టి లోపలికి కృంగిపోయి నాణ్యతలేని సిమెంట్ వాడడం కారణంగా గోడ కూలి ఏడు మంది కార్మికులు ప్రమాదానికి గురయ్యారన్నారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ తీవ్ర వర్షాభావం వల్ల స్కూల్లకు సైతం సెలవు ప్రకటిస్తే, మరోవైపు వర్షంలోనే నాణ్యతలేని పనులను కొనసాగింప చేయించడం వల్ల కార్మికులు బలి పశువులుగా మారాల్సి వచ్చిందన్నారు. సుబ్రహ్మణ్యం అనే కార్మికుడికి చేతులు కాళ్లతో పాటు అనేక చోట్ల ఫ్రాక్చర్లు కాగా అముకుతాడు నుండి వచ్చిన రోజువారి కూలీ షేక్షావలికి కాలు ఫ్రాక్చర్ అయిందన్నారు. అంజి, ఏటీఎం, రాము తోపాటు మరో కూలీ గాయాలతో హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారన్నారు. పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాల నుండి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పనికి వచ్చిన కూలీలను తమ నాణ్యతలేని పనులకు ఉపయోగించిన కాంట్రాక్టర్ మరియు అధికారులు వాళ్ళని ప్రమాదంలోకి నెట్టివేశారన్నారు. తీవ్ర గాయాలైన వారికి లక్ష, మిగిలిన వారికి 25,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 గంటలకు ప్రమాదం జరిగితే అధికారి గాని కాంట్రాక్టర్ గాని ఒక్కరుకూడా పని దగ్గర లేరు అంటే ఎంతటి బాధ్యతారహితంగా ఉన్నారో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే కర్నూలు నగరంలో 70 చోట్ల కోటి రూపాయల దాకా ఖర్చు పెట్టి కట్టిన టాయిలెట్లు నిర్వహణ సిబ్బందిని నియమించని కారణంగా అవన్నీ ఏ రోజు ఉపయోగపడకపోయినా నేడు పనికిరానివిగా మారిపోయాయన్నారు. సుందరీకరణ పేరుతో ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లతో కలిపి కొల్లగొడుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విచారణ జరిపించి, కాంట్రాక్టర్ మరియు అధికారుల పై చర్యలు తీసుకుని బాధిత కార్మికులకు మెరుగైన వైద్యం అందించి వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ఉన్న టాయిలెట్లకు నిర్వహణ సిబ్బంది లేరు కొత్త టాయిలెట్లకు నాణ్యతే లేదు**

**కర్నూలియన్ బోర్డు వద్ద జరిగిన టాయిలెట్ గోడ ప్రమాదం పై విచారణ జరిపించి, బాధితులకు లక్ష రూపాయలు పరిహారం అందించాలి**






## పేదోడి సొంతింటి కల కోసం పోరాటం చేయాలి-సిపిఐ




కర్నూలు, జులై 27విభారె న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం నందు సమావేశం జరిగింది ఈ సమావేశం కి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఖాజా హుస్సేన్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశం ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథ్ పాల్గొని మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఉన్నటువంటి నిరుపేదలకు సొంత ఇంటి కల వరి దాకా భారత కమ్యూనిస్టు పార్టీ నగరనాయకత్వం పోరాటం చేస్తూనే ఉండాలని రాష్ట్రంలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వదిలేసి నిర్మాణం పూర్తయిన టిడికో పిల్లను పట్టించుకోకుండా ప్రజల్ని మోసం చేసే విధంగా కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి రుద్రవరం దగ్గర పేదలకు పట్టాలు ఇచ్చి ఇప్పటిదాకా వాటి గురించి మాట్లాడినటువంటి దాఖలాలు లేదని కావున పేదలందరూ ఏకమై సొంతిల్లు కల నెరవేరే దాకా భారత కమ్యూనిస్టు పార్టీ జెండా పట్టుకుని ముందుకు కదలాలని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సమావేశంలో పాల్గొన్న వారి నిర్దేశించి ఆయన మాట్లాడారు దాదాపుగా నిర్మాణ దశలో ఉన్నటువంటి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న 18 800 ఇండ్లు ఉన్నప్పటికీ వాటి గురించి అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆలోచించిన దాఖలాలు లేవని అవసరం అయితే పేదలనంతరి సమీకరించి తిడుకో గృహాలను స్వాధీన పరుస్తావని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు గిడ్డమ్మ బీసన్న నల్లన్నపాలొగొన్నారు.

## 31 న కౌన్సిల్ సమావేశం

నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :- పురపాలక కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఈ నెల 31 న జరుగు తుందని గురువారం ఓ ప్రకటనలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణానికి సంబంధించిన అభివృద్ధి అంశాలు పలు సమస్యలు ఆధారంగా అజెండా లో రూపొందించినట్లు తెలిపారు. కౌన్సిల్ అజెండా ను స్థానిక శాసనసభ్యులకు. మున్సిపల్ ఛైర్ పర్సన్ కు. కౌన్సిలర్లకు పంపించడం జరిగిందన్నారు . సర్వ సభ్య సమావేశం కు మున్సిపల్ అధికారులు. కౌన్సిలర్లు హాజరు కావాలని సూచించారు.



## మిడ్ డే మిల్ వర్కర్స్ బడ్జెట్ పెంచాలని మెనూ పెంచాలని ఆయాలకు నైట్ వాచ్మెన్ లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలనిజూలై 31న కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే ధర్నాలో పాల్గొనండి




కర్నూలు, జులై 27విభారె న్యూస్ : ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కేంద్ర బడ్జెట్ పెంచాలని మెనూ చార్జీలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాల నీ ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు జే నాగేశ్వరరావు సంఘము జిల్లా నాయకులు లలితమ్మ అనసూయమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పిలుపునిచ్చారుకార్మిక కర్షక భవన్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఒక రూపాయి 25 స్పెషల్ నుండి ప్రభుత్వానికి విద్యార్థులకు ఎనలేని సేవ చేస్తున్నారు నిత్యవసర ధరలు కనుగుణంగా మెనూ ఛార్జి 20 రూపాయలు ఇవ్వాలని గ్యాసు ఉచితంగా సరఫరా చేయాలని రెండు జతల యూనిఫామ్ గుర్తింపు కార్డులు గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రత్యేక మెనూ పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదని వంట పాత్రలు వంట చెట్లు నిర్మించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారుపాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు నైట్ వాచ్మెన్ లకు ఉద్యోగ భద్రత యూనిఫామ్ గుర్తింపు కార్డులు రాజకీయ వేధింపులు ఉండరాదని ఇతర పనులు చేయించారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుపై సమస్యలన్నిటిని పరిష్కరించాలని జూలై 31న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా 11 గంటలకు ప్రారంభమవుతుందని ధర్నాలో మిడ్ డే మీల్స్ వర్కర్స్ మరియు ఆయాలు నైట్ వాచ్మెన్లు పెద్ద ఎత్తున పాల్గొనండి అని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.

## సంక్షేమమే జగనన్న సురక్ష ధ్యేయం.

### --రవి చంద్రా రెడ్డి కమిషనర్

నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :- సంక్షేమ మే జగనన్న సురక్ష ధ్యేయం అని అలాంటి జగనన్న సురక్ష పథకంతోనే ప్రజలు మెరుగైన సేవలు పొందే అవకాశం ఉందని నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. 40-41-42 వార్డుల కు సంబంధించి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం భైరమాల్ వీధి లో అంభ భవాని కల్యాణ మండపంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా -మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్. పున్నా శేషయ్య. ఎపి ఎస్ పి డిసి యల్ డైరెక్టర్ శశికళారెడ్డి. . పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి రావడంతో, మంచి జరుగుతుందన్నారు. . ఒక పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగానే జగనన్న సురక్షలో ప్రజలు వివిధ రకాలైన సేవలు పొందే అవకాశం ఉందన్నారు. . ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. -2612 వివిధ రకాల సర్టిఫికెట్లు కోసం అప్లై చేసారని ఈ రోజు 1088 - సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ . అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. ఫుడ్ ఇన్స్పెక్టర్ యుగందర్ రెడ్డి . టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. వైయస్ ఆర్ పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది . వైసీపీ నేతలు గ్రుహ సారధులు. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటిని కాచి చల్లార్చి తాగాలి.

### డాక్టర్ అంకిరెడ్డి హెల్త్ ఆఫీసర్ నంద్యాల



నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :-నంద్యాల . పట్టణ ప్రజలు త్రాగునీటిని కాచి వడబోసి తాగవలెనని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి సూచించారు. ఆయన గురువారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ ప్రస్తుతం భారీగా కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు వస్తున్నాయి. కుళాయి నీటిని త్రాగునీరుగా ఉపయోగించుకొనే ప్రజలు నీటిని వేడి చేసి వడకాచి ఉపయోగించుకోవాలని తెలిపారు. కలుషిత ఆహారం, చల్లని ఆహార పదార్థాలు తినరాదని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరునిల్వ ఉంచకుండా, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలెనని పట్టణ ప్రజలకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి తెలిపారు .

## పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్ లను పంపిణీ చేసిన కౌన్సిలర్ తబ్రేజ్



నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :- పట్టణంలో గురువారం నాడు పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్లను 4వ వార్డు కౌన్సిలర్ ఎస్. తబ్రేజ్ పంపిణీ చేశారు. స్థానిక కార్యాలయం వద్ద తబ్రేజ్ తో పాటు కో ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, సచివాలయ శానిటరీ సూపర్వైజర్ హనుమంతు, మునిసిపల్ మేస్త్రి ప్రవీణ్, వైకాపా నాయకులు రామయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఎండనగా వాననకల్లో కష్టపడుతుంటారని వర్షాకాలం రావడంతో తెల్లవారుజామున వర్షంలో వాళ్ళు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తారని, అటువంటి వారికి రైన్ కోట్లు ఇవ్వడం వల్ల వారి ఆరోగ్యం బాగుంటుందని, వర్షంలో తడవకుండా వారు వారి విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే గతంలో కూడా చలికాలంలో వారికి వెచ్చని కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కో ఆప్షన్ సభ్యులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమని అభినందించారు.

## జిల్లా కు జగనన్న విద్యా దీవెన 64.24..012.



నంద్యాల మా ప్రతినిధి జూలై 27 విభారె న్యూస్ :- గురువారం నంద్యాల కలెక్టర్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా బీసీ, ఈబీసీ, మైనారిటీ, విద్యార్థులకు 64,24,012/- రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ . నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాషా , మార్కెట్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి. డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సబిహా పర్వీన్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రచురణల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దేవాదాయ శాఖ మాత్యులు.

శ్రీశైలం జూలై 27 విభారె న్యూస్. దేవస్థాన ప్రాంగణంలో సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయం ఆవరణలో ప్రచురణల విక్రయ కేంద్రాన్ని ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**